జీడీపీ డౌన్.. ఇన్‌ఫ్రా స్లో

తొలి త్రైమాసికంలో 15 నెలల కనిష్టానికి వృద్ధిరేటు

- ఈ ఏప్రిల్-జూన్‌లో 6.7 శాతానికే పరిమితం
- జూలైలో 6.1 శాతానికి మందగించిన కీలక రంగాల పనితీరు
- తాజాగా విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాల్లో తేటతెల్లం

న్యూఢిల్లీ, ఆగస్టు 30: దేశ ఆర్థిక వ్యవస్థను నిస్తేజం ఆవరించింది. ఓవైపు వృద్ధిరేటు.. మరో వైపు కీలక రంగాల పనితీరు మందగించాయి. శుక్రవారం విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాల్లో ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో దేశ జీడీపీ 15 నెలల కనిష్టానికి దిగజారినట్టు తేలింది. అలాగే జూలై నెలకుగాను 8 కీలక రంగాల్లో వృద్ధిరేటు 6.1 శాతానికే పరిమితమైనట్టు స్పష్టమైంది.

వ్యవసాయ, సేవా రంగాలు డీలా

వ్యవసాయ, సేవల రంగాల ప్రదర్శన పేలవంగా ఉండటమే ఈ ఏప్రిల్-జూన్‌లో దేశ జీడీపీ వృద్ధిరేటు 5 త్రైమాసికాల కనిష్ఠాన్ని తాకుతూ 6.7 శాతానికే పరిమితం కావాల్సి వచ్చిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) పేర్కొన్నది. 2023 జనవరి-మార్చిలో దేశ జీడీపీ వృద్ధిరేటు 6.2 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ స్థాయి దరిదాపుల్లోకి ఇప్పుడే గణాంకాలు వెళ్లాయి. కాగా, గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఏప్రిల్-జూన్‌లో 8.2 శాతంగా ఉండటం గమనార్హం. ఈ ఏడాది జనవరి-మార్చిలోనూ 7.8 శాతం వృద్ధి కనిపించింది. దీంతో 3 నెలల్లో జీడీపీ 1 శాతానికిపైగా పడిపోయినట్టైంది.

ఆయా రంగాలవారీగా..

ఈ ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో వ్యవసాయ రంగ జీవీఏ (గ్రాస్ వాల్యూ ఆడెడ్) 3.7 శాతం నుంచి 2 శాతానికి క్షీణించినట్టు ఎన్ఎస్‌వో తెలియజేసింది. అలాగే ఆర్థిక, నిర్మాణ, ప్రొఫెషనల్ సర్వీసెస్ జీవీఏ కూడా నిరుడు ఏప్రిల్-జూన్‌తో పోల్చితే 12.6 శాతం నుంచి 7.1 శాతానికి దిగజారింది. ట్రేడ్, హోటల్స్, రవాణా, కమ్యూనికేషన్ అండ్ సర్వీసెస్ విభాగాల్లోనూ వృద్ధి 9.7 శాతం నుంచి 5.7 శాతానికి పతనమైంది. ఈ క్రమంలోనే ప్రధానమైన తయారీ రంగ జీవీఏ 2 శాతం పెరిగి 7 శాతానికి పుంజుకున్నా.. మైనింగ్-క్వారీయింగ్, విద్యుత్తు, గ్యాస్, నీటి సరఫరా ఇతర యుటిలిటీ సర్వీసుల్లో ఆకర్షణీయ వృద్ధి ఉన్నా ఫలితం లేకపోయింది. ఇదిలావుంటే ప్రస్తుత ధరల వద్ద ఈసారి జీడీపీ విలువ రూ.77.31 లక్షల కోట్లుగా ఉన్నట్టు ఓ ప్రకటనలో ఎన్ఎస్‌వో తెలిపింది.

మౌలికం బేజారు

దేశ పారిశ్రామిక ప్రగతికి ప్రామాణికంగా భావించే 8 కీలక రంగాల్లో మందగమనం అలుముకున్నది. గత నెల జూలైలో బొగ్గు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లోని ఉత్పాదకతలో వృద్ధిరేటు 6.1 శాతంగానే ఉన్నది. నిరుడు జూలైలో ఇది 8.5 శాతంగా ఉండటం గమనార్హం. భారతీయ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండటం విశేషం. అలాంటిదిప్పుడు ఆయా రంగాల్లో ఉత్పత్తి ఏడాది కాలంలో 2.4 శాతం మేరకు పడిపోయింది. ముడి చమురు ఉత్పత్తి మైనస్ 2.9 శాతంగా, సహజ వాయువు ఉత్పత్తి మైనస్ 1.3 శాతంగా ఉండటం దెబ్బతీసిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే బొగ్గు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు రంగాల్లోనూ ఉత్పాదకత గతంతో పోల్చితే వరుసగా 6.8 శాతం, 7.2 శాతం, 5.5 శాతం, 7 శాతాలకు పడిపోయింది. దీంతో రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువుల రంగాల్లో 6.6 శాతం, 5.3 శాతం చొప్పున వృద్ధి నమోదైనా ప్రయోజనం లేకపోయింది.

గూగుల్ పేలో కొత్త ఫీచర్లు

- యూపీఐ సర్కిల్ పరిచయం
- ఈరూపీ వోచర్ల జారీ, ట్యాప్‌అండ్‌పే పేమెంట్లు షురూ

న్యూఢిల్లీ, ఆగస్టు 30: ప్రముఖ పేమెంట్స్ యాప్ గూగుల్ పేలో కొత్త ఫీచర్లను తీసుకొచ్చారు. ఇందులో భాగంగానే శుక్రవారం యూపీఐ సర్కిల్‌సహా మరికొన్నింటిని పరిచయం చేశారు. ముంబైలో 3 రోజులపాటు జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ (జీఎఫ్ఎఫ్) 2024 ముగింపు సందర్భంగా ఈ మేరకు గూగుల్ పే నుంచి ప్రకటనలు వచ్చాయి. కాగా, యూపీఐ సర్కిల్‌తో గూగుల్ పే వినియోగదారులు (ప్రైమరీ యూజర్లు) తమ కుటుంబ సభ్యులు, స్నేహితులను సెకండరీ యూజర్లుగా అనుమతించవచ్చు. దీంతో తమ బ్యాంక్ ఖాతాను లింక్ చేసుకోకుండానే ఇకపై వీరంతా కూడా ప్రైమరీ యూజర్ అకౌంట్ ద్వారానే డిజిటల్ చెల్లింపులను జరుపుకోవచ్చు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) భాగస్వామ్యంతో దీన్ని తీసుకొచ్చింది. అలాగే ఈ సందర్భంగా యూపీఐ వోచర్స్ (ఈరూపీ)నూ గూగుల్ పే ప్రారంభించింది. ప్రభుత్వం, కార్పొరేట్ సంస్థలతోపాటు ప్రస్తుత యూపీఐ వినియోగదారులు వీటిని జారీ చేయవచ్చు. అంతేగాక రూపే కార్డుల కోసం ట్యాప్‌అండ్‌పే చెల్లింపుల సౌకర్యాన్నీ కల్పించింది. ఈ పేమెంట్స్ కోసం రూపే కార్డుదారులు తమ మొబైల్ ఫోన్లను కార్డులతో అనుసంధానించుకోవాల్సి ఉంటుంది. యూపీఐ లైట్ కోసం ఆటోపే ఆప్షన్, యాప్‌పై క్లిక్‌పే క్యూఆర్ కోసం సపోర్ట్‌నూ అందిస్తున్నది. కాగా, ఆర్థిక వ్యవస్థలో డిజిటలైజేషన్‌ను మరింత విస్తృతపర్చడానికి ఈ నెలలో జరిగిన ద్రవ్యసమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తీసుకున్న నిర్ణయాలు, ఇచ్చిన అనుమతుల మేరకే ఈ ఫీచర్లు అందుబాటులోకి వచ్చాయి.

బ్రోకర్లపై సెబీ కొరడా

46 స్టాక్, కమోడిటీ బ్రోకరేజీల రిజిస్ట్రేషన్లు రద్దు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. 46 స్టాక్, కమోడిటీ బ్రోకరేజీ సంస్థలపై కొరడా ఝుళిపించింది. నిబంధనల మేరకు లేని 39 స్టాక్ బ్రోకర్లు, 7 కమోడిటీ బ్రోకర్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను శుక్రవారం రద్దు చేసింది. అలాగే 22 డిపాజిటరీ పార్టిసిపెంట్స్ రిజిస్ట్రేషన్లనూ క్యాన్సిల్ చేస్తూ నిర్ణయం తీసుకున్నది. రిజిస్ట్రేషన్లు రద్దైనా.. స్టాక్ లేదా కమోడిటీ బ్రోకర్లుగా, డిపాజిటరీ పార్టిసిపెంట్లుగా గతంలో తీసుకున్న చర్యలకు, వైఫల్యాలకు ఇకపైనా వారు బాధ్యులేనని వేర్వేరుగా ఇచ్చిన తాజా ఆదేశాల్లో సెబీ స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే సెబీకి బాకీపడిన వడ్డీలు, ఫీజులు, ఇతరత్రా బకాయిలను చెల్లించాల్సిందేనన్నది.

10 లక్షల కోట్లు పెరిగిన సంపద

స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీతో మదుపర్లలో ఖుషి

ముంబై, ఆగస్టు 30: దేశీయ స్టాక్ మార్కెట్ల రికార్డుల పరంపర కొనసాగుతున్నది. రోజుకొక చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరుకుంటున్న సూచీలు శుక్రవారం మరో మైలురాయికి చేరుకున్నాయి. అంతర్జాతీయ స్టాక్ మార్కెట్లు జోరు కొనసాగుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరించడం, వచ్చే నెలలో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఫలితంగా ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 231.16 పాయింట్లు లాభపడి చారిత్రక గరిష్ఠ స్థాయి 82,365.77 వద్ద ముగిసింది. వారాంతం ట్రేడింగ్‌లో 2,228 సూచీలు లాభపడగా, 1,701 సూచీలు నష్టపోయాయి. మరో సూచీ నిఫ్టీ సైతం ఉన్నత శిఖరానికి చేరుకున్నది. వరుసగా 12 రోజులుగా పెరుగుతూ వచ్చిన నిఫ్టీ శుక్రవారం సైతం 83.95 పాయింట్లు ఎగబాకి 25,235.90 పాయింట్ల వద్ద ముగిసింది. దీంతో స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీతో మదుపరుల సంపద రూ.10 లక్షల కోట్లు పెరిగింది. గత తొమ్మిది సెషన్లలో సెన్సెక్స్ 1,941 పాయింట్లు లాభపడటంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ. 10,00,028 కోట్లు పెరిగి రూ. 4,64,39,993.77 కోట్లు(5.54 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. వచ్చే నెలలోనే ఫెడ్ వడ్డీరేట్లను తగ్గించనుండటంతో గ్లోబల్ మార్కెట్లు ఉవ్వెత్తున ఎగిశాయి..దీంతో దేశీయ సూచీలు కూడా పరుగులు పెట్టాయని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.



- మొత్తంమీద ఈ వారంలో సెన్సెక్స్ 1,279.56 పాయింట్లు(1.57 శాతం), నిఫ్టీ 412.75 పాయింట్లు(1.66 శాతం) లాభపడ్డాయి. గత తొమ్మిది రోజుల్లో సెన్సెక్స్ 1,941(2.41 శాతం), నిఫ్టీ 1,097 పాయింట్లు(4.54 శాతం) చొప్పున పెరిగాయి.
- వారాంతం ట్రేడింగ్‌లో బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా, ఎన్‌టీపీసీ, ఎయిర్‌టెల్, సన్ ఫార్మా షేర్లు ఒక్క శాతానికి పైగా లాభపడ్డాయి. దీంతోపాటు టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్‌అండ్‌టీ, ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, కొటక్ బ్యాంక్, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్, నెస్లేలు లాభాల్లో ముగిశాయి.
- కానీ, టాటా మోటర్స్, రిలయన్స్, టెక్ మహీంద్రా, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతిలు నష్టపోయాయి.
- రంగాలవారీగా చూస్తే రియల్టీ 1.88 శాతం బలపడగా, హెల్త్‌కేర్ 1.41 శాతం, యుటిలిటీస్, కమొడిటీస్, టెక్, సేవల రంగ షేర్లు కదంతొక్కాయి.

ఆర్థికాభివృద్ధిలో విదేశీ వాణిజ్యం కీలకం

ఎంసీఆర్ హెచ్ఆర్డీ డీజీ శశాంక్ గోయల్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): ప్రపంచ ఆర్థికాభివృద్ధిలో, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో విదేశీ వాణిజ్యం, పెట్టుబడులు కీలకపాత్ర పోషిస్తాయని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి (ఎంసీఆర్‌హెచ్ఆర్డీ) కేంద్రం డైరెక్టర్ జనరల్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ శశాంక్ గోయల్ చెప్పారు. విదేశీ వాణిజ్యం కేవలం జీడీపీని మాత్రమే కాదు.. ఉద్యోగావకాశాలు, వేతనాలను కూడా పెంచుతుందని పేర్కొన్నారు. భారత విదేశాంగ మంత్రిత్వశాఖ ఐటెక్ విభాగం సహకారంతో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తల శిక్షణా కోర్సు శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోయల్ మాట్లాడుతూ.. ఈజిప్ట్, భారత్ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు చారిత్రాత్మకంగా ఉన్నాయని గుర్తుచేశారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తలకు, వారి దేశాభివృద్ధికి దోహదపడేందుకు అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను అందిస్తాయని చెప్పారు. అనంతరం ఈజిప్ట్ వాణిజ్య దౌత్యవేత్తలకు కోర్సు పూర్తి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ డాక్టర్ మాధవి రవులపాటి, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో పీబీపార్టనర్స్ ఆఫీస్

హైదరాబాద్, ఆగస్టు 30: పాలసీబజార్ ఇన్సూరెన్స్ బ్రోకర్‌కు చెందిన పీబీపార్టనర్స్.. హైదరాబాద్‌లో నూతన కార్యాలయాన్ని ప్రారంభించడంతోపాటు కస్టమర్ కేర్ సెంటర్‌ను నెలకొల్పనున్నట్లు పీబీపార్టనర్స్ అసోసియేట్ డైరెక్టర్, సేల్స్ హెడ్ అమిత్ భదోరియా తెలిపారు. వచ్చే రెండేండ్లలో వరంగల్, కరీంనగర్‌తోపాటు వైజాగ్, తిరుపతి, కోయంబత్తూర్‌లో కార్యాలయాలను తెరువాలనుకుంటున్నట్లు చెప్పారు.

యూబీఐతో టయోటా జట్టు

న్యూఢిల్లీ, ఆగస్టు 30: టయోటా కిర్లోస్కర్ వాహనాలను కొనుగోలు చేసేవారికి రుణాలు అందించాలనే ఉద్దేశంతో యూబీఐతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ ఒప్పందంలో భాగంగా కంపెనీ వాహనాలపై 90 శాతం వరకు రుణం లభించనున్నది.

న్యాయవాదిపై దాడిని ఖండించిన బార్ కౌన్సిల్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డిలో న్యాయవాది చైతన్యపై జరిగిన దాడిని రాష్ట్ర బార్ కౌన్సిల్ ఖండించింది. ఈ ఘటనపై బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కే సునీల్‌గౌడ్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు పీ విష్ణువర్ధన్‌రెడ్డి నేతృత్వంలో శుక్రవారం బార్ కౌన్సిల్ సభ్యులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. చైతన్యపై దాడికి పాల్పడినవారిపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు.

• శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెలుగా విమానం

మస్కట్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఏ300-608ఎస్‌టీ బెలుగా విమానం(అతి పెద్దది) శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి రాత్రి 12.17 గంటలకు చేరుకుంది. ఇంధనం నింపడంతో పాటు సిబ్బంది విశాంత్రి కోసం ఇక్కడికి చేరుకున్న విమానం ఆకాశంలో అద్భుతమైన ప్రదర్శన చేసినట్టు జీఎంఆర్ ప్రతినిధులు తెలిపారు. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు థాయ్‌లాండ్‌కు బయలుదేరినట్టు వివరించారు. బెలుగా విమానం ఇప్పటి వరకు మూడుసార్లు శంషాబాద్‌కు వచ్చినట్టు వెల్లడించారు. మొదటిసారి డిసెంబర్ 2022, రెండోసారి ఆగస్టు 2023, మూడోసారి ఆగస్టు 2024లో వచ్చినట్టు చెప్పారు. – శంషాబాద్ రూరల్

డ్రగ్ డిటెక్షన్ కిట్లతో మెరుగైన ఫలితాలు

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): డ్రగ్ డిటెక్షన్ కిట్‌లతో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అబ్కారీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలనకు ఎక్సైజ్ సిబ్బంది టీజీ న్యాబ్‌తో కలిసి పనిచేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తనిఖీలు జరుపుతున్నప్పుడు మహిళలు ఉంటే మర్యాదగా వ్యవహరించాలని, మహిళ కానిస్టేబుళ్లతో తనిఖీలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ఖురేషి, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి పీవోడబ్ల్యూ రాష్ట్ర మహాసభలు

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో శనివారం నుంచి మూడు రోజులపాటు పీవోడబ్ల్యూ రాష్ట్ర ఏడో మహాసభలను నిర్వహించనున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, ప్రధాన కార్యదర్శి మంగ వెల్లడించారు. శుక్రవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. శనివారం నగరంలో ర్యాలీ, బహిరంగసభ, సెప్టెంబర్ 1న రాష్ట్ర మహాసభల ప్రారంభం, 2న ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్టు చెప్పారు. జనాభా ప్రాతిపదికన మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని, హత్యాచారాలను అరికట్టడానికి ప్రత్యేక చట్టాలు చేయాలనే డిమాండ్లను చర్చిస్తామని తెలిపారు. ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షురాలు అపర్ణ, ఏపీ పీవోడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి ఎం లక్ష్మి హాజరవుతారని తెలిపారు.

పార్టీ ఫిరాయింపుదారులపై వేటు వేయండి

హైకోర్టులో పిల్ దాఖలు చేసిన కేఏ పాల్

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై అనర్హత వేటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘానికి ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ పిల్‌కు నంబర్‌ను కేటాయించేందుకు హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. దీంతో ఈ వ్యవహారంపై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును కొందరు ప్రజాప్రతినిధులు కాలరాశారని పాల్ వాదించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ బీఆర్ఎస్ తరఫున గెలిచిన కొద్ది రోజులకే కాంగ్రెస్ తరఫున పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేశారని, ఇది ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అని పేర్కొన్నారు. ఇలాంటివారిని చట్టసభల్లో అడుగు పెట్టకుండా నిరోధించాలని, ఫిరాయింపుదారులకు సౌకర్యాలన్నీ రద్దు చేయాలని కోరారు. దీంతో ఇదే వ్యవహారంపై దాఖలైన పిటిషన్లు సింగిల్ జడ్జి వద్ద ఉన్నాయని ధర్మాసనం గుర్తు చేసింది. దీనిపై పాల్ స్పందిస్తూ.. అవన్నీ రాజకీయ ప్రయోజనాలతో కూడిన పిటిషన్లని తెలిపారు. తాము ప్రజాప్రయోజనాల కోసం పిల్ వేశామని, ఆ మేరకు అఫిడవిట్ వేస్తామని చెప్పారు. దీంతో విచారణను సెప్టెంబర్ 1కి వాయిదా వేస్తున్నట్టు ధర్మాసనం ప్రకటించింది.

గోషామహల్ స్టేడియం.. ఇక ఉస్మానియా

అత్యాధునిక హంగులతో నిర్మాణం: కలెక్టర్

హైదరాబాద్ సిటీబ్యూరో, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): గోషా మహల్‌లో 32 ఎకరాల స్థలంలో అత్యాధునిక హంగులతో ఉస్మానియా దవాఖానను నిర్మించబోతున్నట్టు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం ఆయన ద్విచక్ర వాహనంపై గోషామహల్ స్టేడియంలో తిరిగి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందేండ్లకు ఉపయోగపడేలా ఈ దవాఖానను నిర్మించనున్నట్టు వెల్లడించారు. ఈ దవాఖానకు వచ్చే వారికి ట్రాఫిక్ సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

'హౌసింగ్ సొసైటీ' అవకతవకలపై నివేదిక ఏదీ?

సహకార సంఘాల రిజిస్ట్రార్‌పై హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ పాలకవర్గం అవకతవకలపై విచారణ నివేదికను అందజేయాలన్న ఆదేశాలను అమలు చేయకపోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో సెప్టెంబర్ 27న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని రాష్ట్ర సహకార సంఘాల శాఖ రిజిస్ట్రార్ కే హరితను ఆదేశిస్తూ జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. కోర్టు ధిక్కరణ కింద మీపై ఎందుకు చర్యలు చేపట్టరాదో చెప్పాలంటూ ఆ ఉత్తర్వుల్లో హరితను ప్రశ్నించారు.

రోజుకు వెయ్యి కట్టండి

- ఐఏఎంసీకి భూమి కేటాయింపు కేసులో
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): అంతర్జాతీయ మధ్యవర్తిత్వ కేంద్రం (ఐఏఎంసీ) ఏర్పాటుకు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో 3.7 ఎకరాల భూమిని కేటాయించిన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ పిటిషన్ దాఖలు చేయకపోవడంపై హైకోర్టు కన్నెర్ర జేసింది. ఇప్పటికే పలుసార్లు ఆదేశించినప్పటికీ కౌంటర్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. కౌంటరు దాఖలుచేసే వరకు రోజుకు రూ.వెయ్యి చొప్పున జరిమానా చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ మొత్తాన్ని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు చెల్లించాలని స్పష్టం చేసింది. ఆ మేరకు జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ కే సుజన ద్విసభ్య ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 20కి వాయిదా వేసింది. ఆలోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి స్పష్టం చేసింది.

లడ్డూ ప్రసాదం అసత్య వార్తలపై టీటీడీ ఖండన

హైదరాబాద్, ఆగస్టు 30 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూలను భక్తులకు కేవలం రెండు మాత్రమే ఇస్తున్నారని, అదనంగా కావాలంటే ఆధార్ తప్పనిసరని, ఒకసారి లడ్డూలు తీసుకుంటే తిరిగి నెల రోజుల తర్వాతే మళ్లీ అవకాశం ఉంటుందని ఏఈవో వెంకయ్యాచౌదరి పేరుతో ఓ వార్త ప్రచారం జరిగింది. దీనిపై వివరణ ఇచ్చిన టీటీడీ.. లడ్డూ విక్రయ విధానాల్లో మార్పు లేదని, దర్శనం తర్వాత భక్తులకు ఉచిత లడ్డూతోపాటు నాలుగు నుంచి ఆరు లడ్డూల వరకు విక్రయిస్తున్నట్టు చెప్పింది. దర్శనం టికెట్లు, టోకెన్లు లేని భక్తులకు ఆధార్ కార్డు నమోదుతో రెండు లడ్డూలు విక్రయిస్తున్నట్టు క్లారిటీ ఇచ్చింది. నెలకోసారి మాత్రమే లడ్డూలు అన్నది నిజం కాదని, అదనపు లడ్డూలను ప్రతిరోజూ తీసుకోవచ్చని తెలిపింది. గురువారం శ్రీవారికి రూ.4.51కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. చెన్నైకి చెందిన టీవీఎస్ మోటర్స్ ఎండీ వేణుసుదర్శన్ శుక్రవారం టీటీడీకి 16 బైకులను విరాళంగా అందజేసినట్టు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నోటీస్ నెం.88/2024, తేది: 30.08.2024 స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా

PUB0865

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టు ద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in** లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
62241198	స్టీల్ పైప్ (సీమ్‌లెస్) 32mm
52247002A	5W VHF సెట్ కొరకు రేట్ కాంట్రాక్ట్ టెండర్
LH246586	స్టెయిన్‌లెస్ స్టీల్ పైప్స్ సెట్
LH246573	బ్యాటరీ సరఫరా, స్థాపన మరియు పని చేయించుట
77241145	పెయింట్ రెడీ మిక్స్ రెడ్ ఆక్సైడ్
LH246732	ప్రైమరీ కొరకు TPU రింగ్స్ సెట్
67245001B	EOT సరఫరా, స్థాపన మరియు పని చేయించుట
66246644	ట్రాక్ కొరకు ప్లాసర్ పిఎసి ఐటంల సేకరణ
6024PT021	O/R కర్వ్‌డ్ కొరకు స్ట్రెచర్ బార్స్ సేకరణ
54241137	EOLB కాంపోనెంట్ (A) ఆల్ గేర్ కలిగినది
6024PT033	TWST T-8780 & T-7076 సేకరణ
30241011	హెలికల్ స్ప్రింగ్
LY245537	సరఫరా, స్థాపన మరియు పని చేయించుట
45241528A	హై సామర్థ్యం ఇంటర్ వెహికల్ కప్లర్
LV245351A	డిజైనింగ్, సరఫరా, స్థాపన మరియు పని చేయించుట

గమనిక: టెండర్ తెరచు గడువు తేదీలు: తేది: 06.09.2024న క్ర.సం.01, తేది: 09.09.2024న క్ర.సం.02 నుండి 04, తేది: 10.09.2024న క్ర.సం.05 మరియు 06, తేది: 17.09.2024న క్ర.సం.07 నుండి 08, తేది: 18.09.2024న క్ర.సం.09 మరియు 10, తేది: 19.09.2024న క్ర.సం.11, తేది: 20.09.2024న క్ర.సం.12, 23.09.2024న 13, 24.09.2024న 14.

సవరణ
టెండర్ నోటీస్ నెం.86/2024 తేది: 16.08.2024, టెండర్ నెం.30.24.5002ఎ గడువు తేది: 03.09.2024, పూర్తి వివరణ: ఆటోమెటిక్ స్మోక్/ ఫైర్ డిటెక్షన్ యొక్క సరఫరా, స్థాపన, పని చేయించుట మరియు నిర్వహణ గడువు తేదీని ప్రస్తుతమున్న దానికి బదులు 13.09.2024గా చదువుకోగలరు.
పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. 50 లక్షల కంటే తక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ చూడండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/ సికింద్రాబాద్

టెండరు నం. 20-OSW-24-25-Sr. DEE-M-HYD

PUB0867

దిగువ టెండర్లు ముగింపు **తేది: 24-09-2024న 15.00** గంటలకు సంబంధించి భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న **Sr.DEE/M/HYB** వారు ఇ-టెండర్లు కోరుతున్నారు. బిడ్డర్లు తమ ఒరిజినల్/ రివైజ్డ్ బిడ్లను ముగింపు తేది మరియు సమయం వరకు మాత్రమే దాఖలు చేయగలుగుతారు. ఈ టెండరుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు మరియు ఏదేని అటువంటి మాన్యువల్ ఆఫర్ స్వీకరించినప్పటికీ తిరస్కరించబడుతుంది.

పని వివరణ: టెండరు నం. 20-OSW-24-25-Sr.DEE-M-HYB:HYB డివిజన్-సెంట్రల్ హాస్పిటల్ లాలాగూడ వద్ద పార్కింగ్ లాట్స్ నిర్మాణం మరియు బ్లాక్ నెం.99/2కు మెరుగుదలలు. **సుమారు వ్యయం:** రూ. 26,31,968/-, **బయానా:** రూ.52,600/-, **పూర్తి చేయు కాలం:** 9 నెలలు, **ముగింపు తేది:** 24-09-2024

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in
టెండరు పూర్తి వివరాలు చూసేందుకు నోటీసు బోర్డు ప్రదేశం: Sr.DEE/M/HYB, కార్యాలయం, హైదరాబాద్ భవన్, సికింద్రాబాద్- 500071.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, హైదరాబాద్

నం. NW/148/WIII/Tender Notice /2024-25 తేది: 30.08.2024

PUB0871

టెండర్ వివరాలు ఇంతకుముందే **www.ireps.gov.in**లో అప్‌లోడ్ చేయబడినది.

1. టెండర్ నెం.T-202425-2-048 అథారిటీ: కో-ఆర్డ్, పని వివరణ: నాందేడ్ డివిజన్: నాందేడ్- స్టెబుల్ లైన్ 03 నుండి 720mకు పొడగింపు నిమిత్తం ప్రతిపాదన, 30mకు పిట్ లైన్-02 క్యాట్‌వాక్ పొడగింపు మరియు కామన్ లూప్-01 కొరకు ఓవర్‌షూట్ లైన్ (PF-04) (ట్రాక్ పనులు)
టెండర్ విలువ: రూ.10189923.98, **బయానా:** రూ.201000.00, **పూర్తి చేయుకాలం:** పన్నెండు నెలలు, టెండర్ ఫారం ధర: రూ.0/-

టెండర్ నెం. T-202425-2-048
ఇదే తరహా పనులు (50 లక్షల కంటే ఎక్కువ వ్యయం కొరకు: ఏవేని రైల్వే ట్రాక్ పని ట్రాక్ మెయింటెనెన్స్ పని సహ.

పై టెండర్ 23.09.2024న. 15.00 గం.కు ముగించబడును.
Sr.DEN/Co-ord/నాందేడ్

ఓపెన్ ఇ-టెండరు ప్రకటన నం.లు C/E.29/Elec/M/SC/14/WS/OT/ 2024-25 తేది: 29.08.2024

PUB0866

దిగువ ఇవ్వబడిన పని కొరకు **23-09-2024న 15.00 గంటల** వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1. ఇ-టెండరు నం. etender No. C/E.29/Elec/M/SC/14/WS/OT/2024-25 etender No. E-M-SC-14-OT-2024-25. **పని పేరు:** సికింద్రాబాద్ డివిజన్-ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్ డిపార్ట్‌మెంట్-లోయర్ యార్డ్ సికింద్రాబాద్ C&T డిపో వద్ద పవర్ సప్లై అరేంజిమెంట్స్ మరియు L-5 పిట్ లైన్ కొరకు ఇల్యుమినేషన్ సౌకర్యాలు మరియు పిట్ వీల్ లాతే, IOH షెడ్, ఎసి షెడ్ మరియు షంటింగ్ నెక్ సమీపాన అన్ని పిట్ లైన్స్‌కు 750 V AC సప్లై విస్తరణ కొరకు ప్రతిపాదన - విద్యుత్ ఏర్పాట్లు **టెండరు విలువ:** రూ. 2,28,63,874.90, **బయానా:** రూ.2,64,300.00 **CTF:** రూ. 0.00, **పూర్తి చేయు కాలం:**6 నెలలు
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, (M), సికింద్రాబాద్

నం. Dy.CE/CPOH/2024-25/ Tender Notice/3 తేది: 30.08.2024

PUB0868

దిగువ పనుల కొరకు దిగువ తెలిపిన తేదీనమరియు 20.09.2024న **15.00** గంటలు వరకు భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారు ఇ-టెండరు కోరుతున్నారు.

1. టెండరు నం. E-03-CPOH-RYP-2024 **పని పేరు:** CPOH-RYP (66 మెషిన్స్/ 24 నెలలు) వద్ద ట్రాక్ మెషిన్స్ POHకు సంబంధించి మరమ్మతులు. **పూర్తిచేయు కాలం:** 24 నెలలు, **టెండరు విలువ:** రూ. 9,88,27,579.26, **బయానా:** రూ.6,44,100/-, **ముగింపు తేది:** 20-09-2024

1) కాగోరు టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/ సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబ్‌సైట్: **www.ireps.gov.in** దర్శించవల్సిందిగా సూచించబడుతున్నారు.
డిప్యూటీ చీఫ్ ఇంజినీర్/ CPOH/ రాయనపాడు
A1116

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

సెప్టెంబర్ 6న బ్రహ్మాండమైన విడుదల

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

AMB ఎఎంబి- గచ్చిబౌలి	AAA ఎఎఎ - అమీర్‌పేట్	లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	PVR పివిఆర్ - మూసారంబాగ్	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి	PVR ప్రెస్టేజ్ ప్రైమ్ - గచ్చిబౌలి	INOX జి.వి.ఎమ్ - మహీనాగూడ
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	PVR ఐకాన్ - హైటెక్ సిటీ	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	INOX సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
JP జెపి ఎ/సి - చందానగర్	Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
ASIAN షా కాంప్లెక్స్ - చింతల్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	INOX PRISM మాల్ - గచ్చిబౌలి
ASIAN సినీమార్ట్ - ఆర్.సి.పురం	Cinépolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్	AMB ఎఎంఆర్ - మౌలాలి
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి	Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	Cinépolis సుధ ఎ/సి - శాలిబండ	MOVIETIME స్కైమాల్ - సనత్‌మాల్
PVR ఆర్.కె - బంజారాహిల్స్	మిరాజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మిరాజ్ సినిమాస్ - ఐడిపిఎల్	ASIAN సిటీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	TIVOLI టివోలి ఎ/సి - సికింద్రాబాద్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల	విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR గలేరియా - పంజాగుట్ట	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్	లక్ష్మీనరసింహ - మియాపూర్	GLOBAL CINEMAS LLP